# వేసవిలో కోళ్ళ ఉత్పాదన పెంపుదలకు సూచనలు

## గుడ్ల కోళ్ళలో వడదెబ్బ :

వేసవిలో అధిక ఉష్ణోగ్రతతో పాటు వాతావరణంలో తేమకూడా ఎక్కువగా ఉండటం సాధారణ విషయం. వేడివలన కలిగే ఒత్తిడి వలన కోళ్ళ ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. వాతావరణంలో ఉష్ణోగ్రత 33° C మించినప్పుడు, గుడ్ల ఉత్పత్తి తగ్గటంతోపాటు, మరణములు కూడ సంభవించవచ్చును. ఉష్ణోగ్రత 40° C దాటినప్పుడు, ఈ మార్పులు మరింత ఎక్కువగా ఉంటాయి. ఉష్ణోగ్రత 33° C కంటే తక్కువ ఉన్నప్పుడు, వేడి వలన కోళ్ళ ఎదుగుదల, గుడ్ల ఉత్పత్తి, గుడ్డు పెంకు నాణ్యతలో కలిగే మార్పులను ఉపేక్షించటం సాధారణంగా జరుగుతుంది.

## కోళ్ళ శరీర ఉష్ణోగ్రత నియంత్రణ :

శరీరంలోని అధికమైన వేడిని నాలుగు పద్ధతుల ద్వారా కోళ్ళు తమ శరీరం నుండి వదిలించు కుంటాయి.

**1. కన్వెన్షన్ :** బయట వాతావరణం చల్లగా ఉన్నప్పుడు, రెక్కలను చాచటం ద్వారా శరీర ఉపరిభాగాన్ని పెంచుకుని, శరీర ఉష్ణోగ్రతను తగ్గించుకుంటాయి. గాలి ప్రసరణ ఎక్కువగా ఉన్నప్పుడు ఇంకా ఎక్కువ వేడిని వదులుకో గలుగుతాయి. తలపైన, దవడ క్రింద ఉన్న ఎర్రని భాగాలలోని రక్తనాళాలు వ్యాకోచించటం ద్వారా కూడా శరీర ఉష్ణోగ్రతను తగ్గించుకో గలుగుతాయి.



**2. రేడియేషన్ :** శరీరపు వేడి ఎలక్ట్రో మేగ్నటిక్ తరంగాల ద్వారా చల్లని గోడలు, ఇతర వస్తువులను చేరుతుంది.

**3. ఆవిరి ద్వారా చల్లబరచటం :** నోరు తెరచి, త్వరత్వరగా ఊపిరిపీల్చటం ద్వారా, నోటి నుండి కోళ్ళు శరీర వేడిని తగ్గించుకుంటాయి. వాతావరణంలో తేమ తక్కువగా ఉన్నప్పుడు ఈ ప్రక్రియ ఎక్కువ తోడ్పడుతుంది.

**4. కండక్షన్ :** శరీరాన్ని లిట్టరు, కేజెస్ వంటి చల్లని వస్తువులకు తగిలించటం ద్వారా కూడా కోళ్ళు కొంతవరకు శరీరపు వేడిని తగ్గించుకుంటాయి.

**5. దాణా తక్కువ తినటం :** శరీర కదలికలను తగ్గించుకోవటం వలన కూడా కోళ్ళు తమ శరీరంలో ఉత్పత్తి జరిగే వేడిని తగ్గించు కుంటాయి.

కోళ్ళ సాధారణ శరీర ఉష్ణోగ్రత 41° C. షెడ్డు వాతావరణం 18–25° C మధ్యన ఉన్నప్పుడు కోళ్ళు రేడియేషన్, కండక్షన్, కన్వెక్షన్ పద్ధతుల ద్వారా కోల్పోవు ఉష్ణోగ్రత, తమ శరీర ఉష్ణోగ్రతను 41° C వద్ద అదుపు చేయడానికి సరిపోతుంది. బయటి ఉష్ణోగ్రత 25° C దాటినప్పుడు, నోటి ద్వారా ఉష్ణోగ్రతను కోల్పోవటం ముఖ్యంగా మారుతుంది.

నోటి ద్వారా ఒక గ్రాము నీరు ఆవిరిగా మారితే, 540 కాలరీల శరీర ఉష్ణాన్ని తగ్గించవచ్చును. బయట వాతావరణం సమశీతోష్ణ స్థితిని (18° C) మించినప్పుడు, కోళ్ళ తమ సాధారణ శరీర ఉష్ణోగ్రత (41° C) ను నిలుపుకోవటానికి శక్తిని వెచ్చించవలసిన వస్తుంది. కాబట్టి వాటి శరీర ఎదుగుదల, గుడ్ల ఉత్పత్తి తగ్గుతాయి.

### కోళ్ళలో వడగాల్పు ఫలితాలు

- ↓ దాణా తినటం
- ↓ గుడ్ల ఉత్పత్తి
- ↓ గుడ్ల బరువు
- ↓ పెంకు నాణ్యత
- ↓ తెల్లసొన చిక్కదనం
- ↓ పెరుగుదల
- ↓ వ్యాధి నిరోధక శక్తి
- ↓ మరణాలు
- ↓ ఒకదానిని ఒకటి పొడుచుకోవటం

**వడగాల్పు వలన గుడ్ల ఉత్పత్తిలో తగ్గుదల ఈ దిగువ అంశాలపైన ఆధారపడి ఉంటుంది.**

1. రోజులో అత్యధిక ఉష్ణోగ్రత
2. అధిక ఉష్ణోగ్రత ఉన్న కాలం
3. ఉష్ణోగ్రత త్వర త్వరగా పెరగటం
4. వాతావరణంలోని తేమ శాతం

వాతావరణం వేడిగా ఉన్నప్పుడు, శ్వాశనాళాల నుండి ఎక్కువ నీటిని వదలి, శరీరాన్ని చల్లబరచటం కొరకు కోళ్ళు నోరుతెరచి, త్వరత్వరగా గాలిని పీల్చుకోవటం, వదలటం చేస్తాయి. అయినప్పటికి, శరీరం తగినంత చల్లబడక పోయినట్లయితే కోళ్ళు విశ్రాంతి లేక మరణించవచ్చును.

ముందుగా వేడికి అలవాటు పడని కోళ్ళలో ఉత్పత్తి తగ్గటం, మరణాలు ఎక్కువగా ఉండటం జరుగుతుంది. ఎదిగే వయస్సులో అధిక ఉష్ణోగ్రతకు అలవాటు పడిన కోళ్ళలో ఈ నష్టాలు తక్కువగా ఉంటాయి.

### వాతావరణంలోని వేడికి తేమకు గల సంబంధం :

వాతావరణంలోని వేడి, తేమల మిశ్రమ ప్రభావమే కోళ్ళ వడదెబ్బకు కారణము. వాతావరణంలో ఉష్ణోగ్రత నిలకడగా ఉన్నప్పటికీ తేమశాతం పెరిగే కొద్దీ కోడి అనుభవించే అసౌకర్యము పెరుగుతుంది. కాబట్టి రైతులు కోళ్ళ షెడ్డులోని ఉష్ణోగ్రత్తతోపాటు, తేమశాతాన్ని కూడా గమనించాలి. తేమశాతం తక్కువ ఉన్నప్పుడు, స్ప్రింక్లర్లు, ఫాగర్లు వంటి సాధనాలు ఎక్కువ ఫలితాన్నిస్తాయి.

తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పుడు ఫాన్లు ఉపయోగించి గాలి కదలికల్ని పెంచడం వలన కోళ్ళలోని వడదెబ్బ ఫలితాలు తగ్గుతాయి. గాలి కదలికల వలన, కోడి శరీరం అనుభవించే ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనినే "విండ్ ఛిల్ ఎఫెక్ట్" అని పిలుస్తారు. వాతావరణంలోని వివిధ ఉష్ణోగ్రతలు, తేమ శాతాల వద్ద గుడ్లకోళ్ళు అనుభవించే ఒత్తిడి (ఇండెక్స్)ని ఈ దిగువ పట్టికలో సూచించబడినది.

### గుడ్ల కోళ్ళలో ఉష్ణోగ్రత, తేమల వలన కలిగే ఒత్తిడి (ఇండెక్స్) పట్టిక

(ఇండెక్స్ = 0.6 × పొడి బల్బు ఉష్ణోగ్రత + 0.4 × తడి బల్బు ఉష్ణోగ్రత)

వాతావరణంలోని తేమ శాతం

ఉష్ణోగ్రత

| °F | °C | 5 | 10 | 15 | 20 | 25 | 30 | 35 | 40 | 45 | 50 | 55 | 60 | 65 | 70 | 75 | 80 | 85 | 90 | 95 | 100 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 68 | 20 | 63 | 63 | 63 | 64 | 64 | 64 | 64 | 65 | 65 | 65 | 66 | 66 | 66 | 66 | 67 | 67 | 67 | 67 | 68 | 68 |
| 72 | 22 | 64 | 65 | 65 | 66 | 66 | 66 | 67 | 67 | 67 | 68 | 68 | 69 | 69 | 69 | 70 | 70 | 70 | 71 | 71 | 72 |
| 75 | 24 | 66 | 67 | 67 | 68 | 68 | 69 | 69 | 70 | 70 | 70 | 71 | 71 | 72 | 72 | 73 | 73 | 74 | 74 | 75 | 75 |
| 79 | 26 | 68 | 69 | 69 | 70 | 70 | 71 | 71 | 72 | 73 | 73 | 74 | 74 | 75 | 75 | 76 | 77 | 77 | 78 | 78 | 79 |
| 82 | 28 | 70 | 70 | 71 | 72 | 72 | 73 | 74 | 74 | 75 | 76 | 76 | 77 | 78 | 78 | 79 | 80 | 80 | 81 | 82 | 82 |
| 86 | 30 | 71 | 72 | 73 | 74 | 74 | 75 | 76 | 77 | 78 | 78 | 79 | 80 | 81 | 81 | 82 | 83 | 84 | 84 | 85 | 86 |
| 90 | 32 | 73 | 74 | 75 | 76 | 77 | 77 | 78 | 79 | 80 | 81 | 82 | 83 | 84 | 84 | 85 | 86 | 87 | 88 | 89 | 90 |
| 93 | 34 | 75 | 76 | 77 | 78 | 79 | 80 | 81 | 82 | 83 | 84 | 84 | 85 | 86 | 87 | 88 | 89 | 90 | 91 | 92 | 93 |
| 97 | 36 | 77 | 78 | 79 | 80 | 81 | 82 | 83 | 84 | 85 | 86 | 87 | 88 | 89 | 90 | 91 | 93 | 94 | 95 | 96 | 97 |
| 100 | 38 | 78 | 79 | 81 | 82 | 83 | 84 | 85 | 86 | 88 | 89 | 90 | 91 | 92 | 93 | 95 | 96 | 97 | 98 | 99 | 100 |

**కోళ్ళకు సుఖప్రదమైన వాతావరణం** (ఉష్ణ ఒత్తడి ఇండెక్స్ 70 కన్న తక్కువ) : ప్రత్యేక శ్రద్ధ అవసరము లేదు.

**హెచ్చరిక** (ఇండెక్స్ 70-75 మధ్య) : ఉష్ణ ఒత్తిడి తగ్గించే చర్యలు మొదలు పెట్టాలి. వెంటిలేషను, ఫాను స్పీడు పెంచాలి. వాతావరణంలో తేమశాతాన్ని బట్టి ఫాగర్సును నడపాలి. త్రాగు నీటి సరఫరాలో జాగ్రత్త వహించాలి. కోళ్ళలో వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా గమనించాలి.

**ప్రమాద సూచిక** (ఇండెక్స్ 76-81 మధ్య): వడదెబ్బ లక్షణాలు కనిపిస్తాయి. వాటిని తగ్గించేచర్యలు చేపట్టాలి. ఫాన్లు, ఫాగర్సను నడపాలి. తినేమేత తగ్గుతుంది. కాబట్టి, దానాలోని పోషకవిలువలను పెంచాలి. అప్పుడప్పుడు త్రాగేనీళ్ళ పైపులలోని నీటిని బయటకు వదిలి, కోళ్ళకు ఎప్పుడూ చల్లనీరు అందేలా చూడాలి. కోళ్ళప్రవర్తనను జాగ్రత్తగా గమనించాలి. షెడ్ల లోపల రాత్రి సమయంలో చల్లగా ఉండేలా చూడాలి.

**అత్యవసర స్థితి** (ఇండెక్స్ 81 పైగా) : తీవ్ర వడగాల్పు లక్షణాలు కనిపిస్తాయి. వాక్సినేషను, కోళ్ళను పట్టుకోవటం వంటి పనులు చేయరాదు. పగటిపూట కోళ్ళకు మేత అందుబాటులో ఉంచరాదు. అర్ధరాత్రి, తెల్లవారురుఝామున, మేత తినే ఏర్పాట్లు చెయ్యాలి. కోళ్ళ శరీరంలోని వేడి ఉత్పత్తిని తగ్గించే చర్యలు చేపట్టాలి.

## గుడ్డు పెంకు నాణ్యతపై వడదెబ్బ ప్రభావం :

వాతావరణంలోని వేడివలన ఒత్తిడికి గుడి అవుతున్న కోళ్ళు త్వరత్వరగా శ్వాస తీసుకోవటం వలన రక్తంలో కలిగే మార్పుల వలన గుడ్డు పెంకు పల్చబడుతుంది. కేవలం దాణాలో కాల్షియం పెంచటం వలన ఈ సమస్య తీరదు. తీవ్ర వడదెబ్బకు లోనైన కోళ్ళ దాణాలో టన్నుకు 2-3 కిలోల పొటాషియం క్లోరైడ్ లేదా అమ్మోనియం క్లోరైడ్ లేదా సోడియం బైకార్బనేట్ (వంట సోడా)ను కలపటం ద్వారా, మరణాల శాతాన్ని తగ్గించవచ్చును.




## త్రాగే నీటి పైపుల నిర్వహణ :

వాతావరణ ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, కోడితాగే నీటి పరిమాణం కూడా పెరుగుతుంది. 21° C వద్ద తాగేనీరు తినే దాణా నిష్పత్తి 2:1 ఉండగా 38° C వద్ద ఈ నిష్పత్తి 8:1 గా ఉంటుంది.

- వేసవిలో కోళ్ళకు అవసరమయినంత, చల్లటి నీరు అందుబాటులో ఉండాలి.
- తాగునీటి పైపులలో తగినంత నీటిప్రవాహం (ఒక నిపిల్ డ్రింకర్‌కి, నిమిషానికి కనీసం 70 సి.సి.) ఉండాలి.
- కోళ్ళు నీరు తాగటానికి సరిపడా నీరు తాగే స్థలము ఉండాలి. నిపిల్స్ డ్రికర్స్ అన్నీ సరిగా పని చేస్తుండాలి.
- నేలమీద పెరుగుతున్న కోళ్ళకు మరిన్ని నీటి పాత్రలను ఏర్పాటు చేయాలి.
- చల్లటి తాగు నీరు కోడి శరీరవేడిని తగ్గించి, వడదెబ్బ ప్రభావాన్ని తగ్గిస్తుంది.
- వాతావరణం వేడిగా ఉండే సమయాల్లో, నీటిపైపులలోని నీటిని తరచు మార్చటం (ఫ్లషింగ్) వలన, కోళ్ళు ఎక్కువగా దాణాను తిని, గుడ్లశాతం మరింత తగ్గిపోకుండా ఉంటాయి.
- ప్లాస్టిక్ నీళ్ళ పైపులలోని నీరు వేసవికాలంలో త్వరగా వేడెక్కుతుంది. కాబట్టి వేడినీటిని అప్పుడప్పుడూ బయటికి విడిచిపెట్టి, చల్లటినీరు ఈ పైపులలోనికి వచ్చేలా చర్యలు తీసుకోవాలి.
- నీటి ఉష్ణోగ్రత 25° C ఉన్నప్పుడు, కోళ్ళు ఎక్కువ నీటిని తాగటం, తద్వారా ఎక్కువ దాణాను తినటం చేస్తాయి. నీటి ఉష్ణోగ్రత 30° C దాటినప్పుడు, తక్కువ నీరు తాగటం వలన, కోళ్ళుతినే దాణా తగ్గిపోతుంది. దీనివలన గుడ్లశాతం కూడా తగ్గిపోతుంది.

- మూత్రము ద్వారా విసర్జించబడిన సోడియం, పొటాషియం, క్లోరైడు, బైకార్బోనేట్లను, తిరిగి రక్తంలో నింపుట కోసం, నీటిద్వారా విటమిన్లను ఎలక్ట్రొలైట్లను ఇవ్వాలి.
- షెడ్డుపైన, బయట ఉన్న ట్యాంకులలోని నీరు ఎండకు వేడెక్కుతుంది. కాబట్టి ఈ టాంకులకు తేలిక రంగులువేసి, ఇన్సులేషన్ చేయటం, మూసి ఉంచటం చేయాలి. షెడ్డులోపలనే ట్యాంకును ఉంచటం మంచిది. (పటము 8 చూడండి).

**వడదెబ్బ తగిలిన కోళ్ళ యాజమాన్యము :**

- వాతావరణం వేడిగా ఉన్నప్పుడు కోళ్ళను బెదిరించరాదు (మధ్యాహ్నం, సాయంత్రం సమయాలలో). ఉదయంగాని లేక చీకటిపడిన తర్వాత కాని షెడ్డులోపలి పనులను చేయాలి.
- కోళ్ళను పట్టుకునే పనులు (ముక్కులు కత్తిరించటం, వాక్సినేషన్లు చేయటం, కోళ్ళను మార్చటం వంటివి) ఉదయాన్నే చేయాలి.
- 'ఎవాపరేటివ్ కూలింగ్' పద్ధతి ద్వారా షెడ్డును చల్లబరచటం కోసం ఫాగర్లను, మిస్టర్లను వాడాలి. ఫాగర్లను ప్రతి 10 నిమిషాలకు 2 నిమిషాల చొప్పున ఉపయోగించాలి. షెడ్డులోని ఉష్ణోగ్రత, తేమలనుబట్టి ఫాగర్లను ఉపయోగించే సమయాన్ని సరిచేసుకోవచ్చును.
- ఉష్ణోగ్రత ఎక్కువ ఉన్నప్పుడు షెడ్డు రేకులపైన స్ప్రింకర్లను వాడటం వలన, షెడ్డులోపల కొంత చల్లబరచవచ్చును.
- వాతావరణం వేడిగా ఉన్నప్పుడు దాణాబండ్లను నడపరాదు.
- రాత్రి సమయంలో కూడ ఫాన్లు నడపటం వలన కోళ్ళు సుఖవంతంగా ఉండటమే కాక, ఎక్కువ దాణాను కూడా తింటాయి.
- కోళ్ళకు తగిలే గాలి సెకండుకు 1.8 నుండి 2 మీటర్ల వేగంతో కదిలేలా ఫాన్లు తిరిగే వేగాన్ని సరిచేయాలి.
- నేలమీద కోళ్ళ కంటె, కేజెస్‌లో ఉన్న కోళ్ళకు వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువ. కేజెస్‌లోని ఉష్ణోగ్రత నడకదారిలోని ఉష్ణోగ్రతకంటె కొంచెం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఫానుగాలి కేజెస్‌లోని కోళ్ళకు తగిలేలా, ఫాన్లు అమర్చాలి.
- కేజెస్‌లో కోళ్ళసంఖ్య పెంచరాదు. కోళ్ళు ఇరుకుగా ఉంటే, వాటి మధ్య గాలి ప్రసరణ తగ్గి, కోళ్ళు ఇంకా ఎక్కువ వేడిని అనుభవిస్తాయి.
- కోళ్ళను మార్చవలసివస్తే, ఉదయం పెందలకడనే గాని, లేక రాత్రి సమయంలోగాని చేయాలి. వాన్‌లోని బాక్సులలో కోళ్ళ సంఖ్యను తగ్గిస్తే వాటి మధ్యగాలి ప్రసరణకు అవకాశం కలుగుతుంది.



**పటము 1. ఫాన్లు, ఫాగర్లు పనిచేసినప్పుడు షెడ్డు లోపల గాలి కదిలే వేగము పెరిగి, షెడ్డు కొంత చల్లబడుతుంది.**




**పటము 2. షెడ్లలో ఫాన్లు, ఫాగర్లు అమర్చవలసిన విధానము. 92 సెం.మీ. వ్యాసముగల ఫాన్ల మధ్య దూరము 15 మీటర్లు ఉండాలి. ఫాగర్ల మధ్య దూరము ఒక మీటరు ఉండాలి.**

# హైలైన్ కోళ్ళకు కావలసిన గాలి ప్రసరణ వివరములు

**(1000 కోళ్ళకు, గంటకు కావలసిన గాలి ప్రసరణ, ఘనపు మీటర్లలో)**

| ఉష్ణోగ్రత | మొదటి వారము | 3వ వారము | 6వ వారము | 12వ వారము | 18వ వారము | 19 వారముల పైన |
|---|---|---|---|---|---|---|
| 21° C | 170 | 255 | 510 | 1275 | 2550 | 4250-5100 |
| 32° C | 340 | 510 | 1020 | 2550 | 5950 | 4650-9350 |

**వడదెబ్బ తగిలిన కోళ్ళకు వెలుతురు :**

- రోజులో ఉష్ణోగ్రత తక్కువ ఉన్న సమయాల్లో ఎక్కువ దాణా తినేలా సాయంత్రం వెలుతురు ఇచ్చే గంటలను తగ్గించి, తెల్లవారుజామున వెలుతురు ఇచ్చే గంటలను పెంచాలి.
- కోళ్ళు ఎక్కువ దాణా తినేలా, అర్థరాత్రి 1-2 గంటలపాటు, షెడ్డులో వెలుతురు ఇవ్వాలి.
- వేడి ఎక్కువగా ఉండే సమయాల్లో, షెడ్డులోపలి వెలుతురు తగ్గేలా, పక్క పరదాలను ఉపయోగించాలి. దీనివలన కోళ్ళు కదలికలను తగ్గించి, విశ్రాంతి పొందుతాయి.

**వడదెబ్బ తగిలిన కోళ్ళ పోషణలో మెలుకువలు :**

వేసవిలో కోళ్ళు తినే దాణా పరిమాణాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలి. కోళ్ళు తినే దాణా పరిమాణము, గుడ్ల ఉత్పత్తి, వయస్సులను బట్టి దాణా ఫార్ములాను తరచు మార్చుకోవాలి. ముఖ్యంగా అమైనో ఆసిడ్లు, కాల్షియం, సోడియం, ఫోస్ఫరస్‌ల సమతూకాన్ని సరిచేసుకోవాలి. వేసవిలో తినేదాణా పరిమాణాన్ని పెంచడానికి తగిన పద్ధతులను అమలుపరచాలి.

- వేడి ఎక్కువగా ఉన్న సమయాల్లో తినే దాణాను తగ్గించి, ఉదయం, సాయంత్రం, అర్థరాత్రి తినే దాణాను పెంచాలి.
- మధ్యాహ్న సమయంలో కనీసం ఒక గంటపాటు మేతతొట్లు ఖాళీగా ఉండేలా చూడాలి. ఉష్ణోగ్రత 36 డిగ్రీల కంటే ఎక్కువ ఉన్నప్పుడు మూడుగంటలపాటు మేత తొట్లు ఖాళీగా ఉండేలా చూడాలి.
- 1 నుండి 2 గంటలపాటు అర్థరాత్రి వెలుగుఇచ్చి, ఎక్కువ దాణా తినేలా చూడాలి.
- దాణా మెత్తగా ఉండరాదు. దాణా పలుకులు పెద్దగా ఉండేలా గ్రైండరులోని జల్లెడను మార్చాలి, లేదా క్రంబుల్ దాణాను కాని వాడాలి. గుడ్ల కోళ్ళలో క్రంబుల్ దాణాను వాడేటప్పుడు, సున్నపురాయి (లైమ్‌స్టోన్) పలుకులు దాణాలో కలపాలి.

**వేసవిలో వాక్సినేషన్లు ఇచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు :**

- నీటిద్వారా వాక్సినేషన్ ఇచ్చేటప్పుడు, వాక్సిన్ మోతాదును, నీటి పరిమాణాన్ని, కోళ్ళు తాగే నీటి పరిమాణానికి అనుకూలంగా మార్చుకోవాలి.
- మందు కలిపిన నీళ్ళను ఒక గంటలోపులో కోళ్ళు తాగివేయాలి. మందు ఇచ్చే ముందు కోళ్ళకు నీరు లేకుండా చేయరాదు. ఉదయం లైట్లు వేసిన వెంటనే మందు నీరు ఇవ్వటం మంచిది.
- వడదెబ్బ తగిలే రోజులలో వాక్సీన్ ఇవ్వకుండా ఉండటం మంచిది. ఆ రోజుల్లో కోడి 'ఇమ్యూన్ సిస్టం" పనిచేసే సామర్థ్యం తగ్గటం వలన, వాక్సినేషన్ పూర్తి ఫలితాలను ఇవ్వకపోవచ్చును.
- వేడి తగిలినప్పుడు వాక్సీన్ సామర్థ్యం త్వరగా తగ్గిపోతుంది. కాబట్టి వాక్సిన్ వాడే సమయం వరకు దానిని ఐసులో కాని, రిఫ్రిజిరేటరులో కాని ఉంచాలి.

**వేసవిలో దాణా ఫార్ములాలు తయారు చేయునపుడు గమనించవలసిన ముఖ్యాంశాలు :**

- కోడి శరీరంలో బాగా జీర్ణమయ్యే ముడి పదార్థాలను (ముఖ్యంగా మాంసకృత్తులు అందించే పదార్థాలను) మాత్రమే ఉపయోగించాలి. దాణాలో, అవసరాన్ని మించిన మాంసకృత్తులు శరీరంలో ఉత్పత్తి జరిగే వేడిని ఇంకా పెంచుతాయి. ఫార్ములాలో, ముడి మాంసకృత్తులు (క్రూడ్ ప్రోటీను) కాకుండా జీర్ణమయ్యే అమైనో ఆసిడ్లను పరిగణనలోనికి తీసుకోవాలి. సింథటిక్ ఏమైనా ఆసిడ్లను దాణాలో కలపటం వలన, దాణాలోని ప్రోటీన్ల శాతాన్ని తగ్గించవచ్చును.
- దాణాలో కావలసిన శక్తిలోని కొంత భాగాన్ని కొవ్వు లేక నూనె ద్వారా కలపటం వలన, శరీరంలో ఉత్పత్తి జరిగే వేడి (హీట్ ఇంక్రిమెంట్) తగ్గి కోళ్ళు సౌకర్యంగా ఉంటాయి.
- వేసవిలో ఫాస్పరస్ అవశ్యకత పెరుగుతుంది. సుమారు 0.025% ఫాస్పరస్‌ను దాణాలో పెంచుకోవటం మంచిది.
- వేసవిలో క్లోరైడు : సోడియం నిష్పత్తి 1 : 1 నుండి 1.1 : 1 మధ్యలోను, ఎలక్ట్రోలైట్ బాలెన్సు. సోడియం + పోటాషియం – కోరైడ్) సుమారు 250గా ఉంచాలి. వేసవిలో శరీరం నుండి బయటకు పోయే సోడియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, దాణాలో సోడియం శాతాన్ని 0.02 నుండి 0.03 వరకు పెంచాలి. నీటిలో ఉప్పు శాతం ఎక్కువ లేకుండా జాగ్రత్త వహించాలి.
- వేసవిలో తినే దాణా తగ్గుతుంది. కాబట్టి, దాణాలో విటమిన్లు, ట్రేస్ మినరల్సు శాతాన్ని పెంచాలి. టన్నుకు 200–300 గ్రాములు విటమిన్–సి కూడా కలపాలి.
- ఆర్గానిక్ జింక్‌ని కలపటం వలన గుడ్డు పెంకు నాణ్యత పెరుగుతుంది. ఆర్గానిక్ రాగిని కూడా కలపటం మంచిది.
- నికార్బజీన్ అనే కాక్సిడియోసిస్ నివారణకు వాడే మందు. వడదెబ్బ వలన మరణించేవాకోళ్ళ సంఖ్యను పెంచుతుంది. కాబట్టి వేసవిలో ఈ మందును వాడరాదు.

## కోళ్ళ షెడ్డులో ఫ్యాన్లు, ఫాగర్లు పనిచేయవలసిన సమయాలు

| వాతావరణం | వేసవికాలం | వర్షాకాలం | చలికాలం |
|---|---|---|---|
| 1. వేడి ఎక్కువ, తేమ ఎక్కువ | 1) ఫ్యాను తిరగాలి | 1) ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫ్యాన్లు తిరగాలి.<br>2) గోనె పట్టాలు కిందకు దించాలి. | 1) ఫ్యాన్లు, ఫాగర్లు అవసరం లేదు |
| 2. వేడి తక్కువ, తేమ తక్కువ | 1) ఫ్యాన్లు, ఫాగర్లు అవసరం లేదు | 1) వర్షం పడేటప్పుడు షెడ్డు పక్క పట్టాలు కిందకు దించాలి | 1) సాయంత్రం 6 గం॥ నుండి ఉదయం 6 గం॥ వరకు పరదాలు దించాలి |
| 3. వేడి ఎక్కువ, తేమ తక్కువ | 1) పరదాలు దించాలి<br>2) ఉదయం 11 గం॥ల నుండి సాయంత్రం 7 గం॥ల వరకు ఫాగర్లు పని చేయాలి | 1) ఫ్యాన్లు, ఫాగర్లు అవసరం లేదు | 1) ఫ్యాన్లు, ఫాగర్లు అవసరం లేదు |
| 4. వేడి తక్కువ, తేమ ఎక్కువ | 1) రాత్రి 8 గం॥ల నుండి తెల్లవారుఝామున 4 గం॥ల వరకు ఫ్యాన్లు తిరగాలి | 1) పగలు 11 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు ఫ్యాన్లు తిరగాలి | 1) ఉదయం 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు పరదాలు దించాలి. |

## పటము 3. వడగాల్పు తగ్గటం కొరకు షెడ్డు నమూనా






పటము–4 : షెడ్డుపైన వరిగడ్డివంటి పదార్థములను కప్పి, షెడ్డు లోపలి వేడిని కొంత తగ్గించవచ్చును.



పటము 5 : గాలి ప్రసరణను అడ్డుకోని పట్టాలను ఉపయోగించి, షెడ్డులోనికి ఎండ, వెలుగు ఎక్కువ పడకుండా నియంత్రించవచ్చును.



పటము 6 : ఎండ, వెలుగు సూటిగా కోళ్ళ పైన పడకుండా, తగినంత చూరును ఉంచాలి.



పటము 7 : షెడ్డులో పెంట ఎక్కువగా ఉంటే గాలి ప్రసరణకు ఆటంకము కలుగుతుంది.



పటము 8 : నీళ్ళ ట్యాంకును షెడ్డులోనే ఉంచటము వలన నీరు వేడెక్కటం తగ్గుతుంది.

**వేసవిలో షెడ్డుతో తీసుకోవలసిన జాగ్రత్తలు :**

షెడ్డులోనికి వచ్చే గాలి ప్రసరణకు ఏ విధమైన అడ్డంకులు లేకుండా జాగ్రత్త వహించాలి. వేసవి రావటానికి ముందే తీసుకోవలసిన జాగ్రత్తలు.

- పాన్లు, స్ప్రింక్లర్లు, ఫాగర్లు వంటివి అన్నింటిని పరిశీలించి, కావలసిన మరమ్మత్తులను జరిపించాలి.
- ఇ.సి. షెడ్లలోని అన్ని పరికరాలను పరిశీలించి, తగిన మరమ్మత్తులు జరిపించాలి. ముఖ్యంగా గాలి ప్రసరణకు, ఉష్ణోగ్రతను క్రమబద్దీకరించే అన్ని పరికరాల విషయంలోను ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి.
- వేసవివచ్చే ముందు షెడ్లలోని పెంటను తీసివేయాలి.
- నీటిపంపులు, పైపులు, నిపిల్స్ వంటి అన్నింటినీ పరీక్షించి, అవసరమైన మరమ్మత్తులు జరపాలి.
- షెడ్డు చుట్టుప్రక్కల ఉన్న అవసరములేని లోహ వస్తువులను (పాడుపడిన మెషిన్లు, కేజెస్ వంటివి) తీసివేయాలి. అవి షెడ్డులోనికి ఎక్కువ వేడిని ప్రసరింప (రిఫ్లెక్షన్) చేయవచ్చును.




పటము 9 : వేసవిలో పాటించవలసిన సమయ పట్టిక.

వడదెబ్బను నియంత్రించే అన్ని చర్యలను (దాణా ఫార్ములాలలో మార్పులు, యాజమాన్య పద్ధతులలో మార్పులు) సకాలంలో చేపట్టటం వలన వేసవి నష్టాలను అదుపులో ఉంచవచ్చును.

Srinivasa
Hy-Line

Srinivasa Farms Private Limited
Srinivasa House, D. No : 59-13-3
Ramachandra Nagar
Vijayawada - 520 008
0866 - 670 1216
0866 - 670 1191
contact@srinivasa.co

© 2016 Hy-Line International